సంపుటి :02 సంచిక :2016 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com
Voice of the people

గురు వారం 23 , అక్టోబర్ 2025

## కమ్యూనిటీ హాల్స్ నిర్వహణ బల్దియాదే



04

- ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ లను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తే చర్యలు తప్పవు
- కొన్ని కమ్యూనిటీ హాల్స్ ను వార్డు అధికారుల కార్యాలయాలకు కేటాయింపు
- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్




# ఐఏఎస్ రిజ్వీ X మంత్రి జూపల్లి

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ
- మంత్రి జూపల్లితో లిక్కర్ హోలోగ్రాం టెండర్లపై విభేదాలు
- రిజ్వీ వీఆర్ఎస్‌ను తిరస్కరించాలని సీఎస్‌కు మంత్రి లేఖ
- అయినప్పటికీ.. వీఆర్ఎస్ ఆమోదించిన ప్రభుత్వం
- ఐఏఎస్ లను మంత్రులు వేధిస్తున్నారు: బీఆర్ఎస్ నేత కేటీఆర్

04

తెలంగాణ ప్రభుత్వం కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి, ఎక్సైజ్ శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావుకు మధ్య వివాదం, ఆ ఐఏఎస్ స్వచ్ఛంద పదవీ విరమణకు (వీఆర్ఎస్) దారితీసింది. రాష్ట్ర వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న రిజ్వీ బుధవారం తన పదవికి వీఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్నారు. నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న రిజ్వీ, వ్యక్తిగత కారణాలతోనే పదవీ విరమణ చేస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ, దీని వెనుక మద్యం హోలోగ్రాం టెండర్ల వివాదం ఉన్నట్లు స్పష్టమవుతోంది. నకిలీ మద్యం, అక్రమ రవాణా, ఎక్సైజ్ పన్ను ఎగవేతను అరికట్టేందుకు హోలోగ్రామ్‌లు కీలకం. అయితే.. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని గతేడాది ఆగస్టు నుంచే తాను రిజ్వీకి సూచిస్తున్నట్లు మంత్రి జూపల్లి ప్రకటించారు. అయితే, సెప్టెంబర్‌లో రిజ్వీ టెండర్ల నిపుణుల కమిటీని పున: వ్యవస్థీకరించాలని ప్రతిపాదించడమే కాకుండా, ఛైర్మన్ పదవి నుంచి తప్పుకొన్నారు. ఈ ప్రతిపాదనను మంత్రి తిరస్కరించినా, రిజ్వీ ఆ ఫైలును మంత్రిని కాదని నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపడంతో వివాదం ముదిరింది. ఏప్రిల్ నాటికి 23 కంపెనీలు బిడ్లు దాఖలు చేసినా టెండర్ల ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ వివాదం నేపథ్యంలోనే రిజ్వీ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

— అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## అక్రమాల బండి

# ఆగడం లేదండీ!

### అవినీతి అధికారి మరో అక్రమ బాగోతం



- మమూనూరు ఎయిర్‌పోర్ట్ భూసేకరణలో చేతివాటం
- ఇద్దరు నకిలీ రైతుల పేర పరిహారానికి గాలం
- రూ.68 లక్షల పరిహారం తన ఖాతాకు మళ్లింపు
- ఆరోపణలపై ఏసీబీ విచారిస్తుండగా వెలుగులోకి..
- మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయేమోనని లోతైన విచారణ

02

'కుక్కపిల్ల, సబ్బు బిళ్లా, అగ్గిపుల్లా.. కాదేది కవితకనర్హం' అని ఓ మహాకవి అన్నట్లు ఆ రెవెన్యూ అధికారికి కాదేదీ అవినీతికి అనర్హం. ఆదాయానికి మించిన అక్రమాస్తుల జమలో ఇప్పటికే ఆయన ఘనాపాఠి. ప్రతాల్లో ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు సృష్టించగల సిద్ధహస్తుడు. ఈ తెలివితోనే అనతి కాలంలోనే రూ.కోట్లకు పడగలెత్తాడు. అందినకాడికి దోచుకున్నాడు. ఈ అక్రమాస్తులపై విచారణ జరుగుతున్నక్రమంలోనే ఏసీబీ మరో అక్రమాన్ని గుర్తించింది. మామునూర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణలో సదరు అధికారి తన లీల చూపించాడు. నక్కలపల్లి పరిధిలో భూసేకరణ చేసినట్లు పేర్కొని ఇద్దరు రైతుల ఖాతాల్లో రైతుల ఖాతాల్లో జమ అయిన సొమ్ము ను తన ఖాతాలోకి బదలాయించుకున్నట్లు తెలిసింది. మూడు నెలల క్రితం ఈ బాగోతం జరగ్గా తాజాగా వెలుగు చూసినట్లు సమాచారం.

— అక్షర దర్బార్, ప్రధానప్రతినిధి

## అత్యధిక మెజార్టీతో గెలవాలి

- జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరాలి
- ప్రజలతో మమేకం కావాలి
- కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలి
- బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు

02



## రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడొచ్చు



సీపీ సన్ ప్రీత్ సింగ్

# సకల ధాన్య సంగ్రహణ సహిత నగరోత్సవం

అక్షర దర్బార్, పరకాల: పరకాల శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో జరగబోయే మహా రుద్రయానికి శని, ఆది, సోమ వారాలలో సకల ధాన్య సంగ్రహణ సహిత నగరోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభించనున్నట్లు మహా రుద్రయాగ కమిటీతోపాటు ఆలయ అర్చకులు కోమళ్ళపల్లి సంపత్ శర్మ తెలిపారు. మూడు రోజులు అనగా శని, ఆది, సోమవారాల్లో పరకాల పట్టణంలోని ప్రతి వీధుల్లో ధాన్య సంగ్రహణ వాహనం వచ్చునని, భక్తులు తమ ఇంటి నుండి ధాన్యం సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలువురు రాజేశ్వరరావు, మహా రుద్రయాగ కమిటీ అధ్యక్షుడు ఎర్ర లక్ష్మన్న,



ఆలయ కమిటీతో పాటు మహా రుద్ర యాగ కమిటీ పావుశెట్టి అనిల్, సుంకరి రామన్న, తోట రవీందర్, ఆముదాల పెల్లి అశోక్ గౌడ్, వావిలాల రాము, కొత్తపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణదానం

## - సీపీ సన్ ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, హనుమకొండ: రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఈవీ శ్రీనివాస్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



## అక్రమాల బండి

# ఆగడం లేదండీ!




- అవినీతి అధికారి మరో అక్రమ బాగోతం
- మమూనూరు ఎయిర్ పోర్టు భూసేకరణలో చేతివాటం
- ఇద్దరు నకిలీ రైతుల పేర పరిహారానికి గాలం
- రూ.68 లక్షల పరిహారం తన ఖాతాకు మళ్లింపు
- ఆరోపణలపై ఏసీబీ విచారిస్తుండగా వెలుగులోకి..
- మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయేమోనని లోతైన విచారణ

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: వరంగల్ మహా నగరంలోని మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయ్.. భూసేకరణ పనులు చకచకా సాగుతున్నాయ్.. ఒక్కో పని నెమ్మదిగానో.. వేగంగానో ముందుకు వెళ్తున్నాయని.. అందరూ భావిస్తుండగా సందట్లో సడేమియా అవినీతి అధికారులు ఈ పనుల్లోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఎయిర్ పోర్ట పనులు ప్రస్తుతం భూసేకరణ దశలో ఉండగా ఓ అవినీతి అధికారి భూసేకరణలోనూ వేలు పెట్టాడు. ఇద్దరు రైతుల నుంచి ఎయిర్ పోర్ట కోసం భూమిని సేకరించినట్లు పేర్కొని వారి ఖాతాల్లో మూడు విడతల్లో రూ.68 లక్షలకు పైగా పరిహార సొమ్ము జమ కాగా, ఆ తర్వాత వాటిని తన ఖాతాల్లో మళ్లించుకున్నాడని తెలిసింది. సదరు అధికారిపై ఏసీబీ విచారణ సాగుతున్నది. విచారణలో భాగంగానే ఏసీబీ ఈ అక్రమాన్ని గుర్తించినట్లు సమాచారం.

### - అక్రమం ఇలా..

ఖిలావరంగల్ మండలంలోని మామునూరు వద్ద ఎయిర్ పోర కోసం ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) వద్ద ఉన్న భూమికి తోడు సుమారు 253 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వం కొద్ది నెలల క్రితం రూ.205 కోట్లు మంజూరు చేసింది. తాజాగా కొద్ది రోజుల క్రితం సర్కార్ మరో రూ.90 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వం కేటాయించిన నిధులతో కలెక్టర్ ఆధ్వర్యంలో భూసేకరణ ప్రక్రియ యుద్ధప్రాతిపదికన జరుగుతుంది. రెవెన్యూ అధికారులు ఐదు గ్రామాల పరిధిలో భూసేకరణ చేపట్టారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందజేస్తుంది. అయితే.. ఆ సొమ్మును కూడా వదిలిపెట్టకుండా కొట్టేయాలని ఓ రెవెన్యూ అధికారి పథకం రచించాడు. అనుకున్నదే తడవుగా నక్కలపల్లి పరిధిలో ఇద్దరు రైతుల పేర్లను ఎంచుకున్నాడు. వారి భూమిని సేకరించినట్లు రికార్డుల్లో పేర్కొనగా ఆ ఇద్దరి ఖాతాల్లో మూడు విడతల్లో ఒకసారి రూ.30 లక్షలు, రెండో విడతలో రూ.20 లక్షలు, మూడో విడతలో రూ.18 లక్షలు జమయ్యాయి. అనంతరం ఆ మొత్తాన్ని సదరు అధికారి తన ఖాతాలోకి మళ్లించుకున్నట్లు తెలిసింది. మూడు నెలల క్రితం ఇది జరిగినట్లు సమాచారం.

### - ఏసీబీ విచారణ

భూసేకరణలో భాగంగా ప్రభుత్వ పరిహారం కొట్టేసిన రెవెన్యూ అధికారిపై ఇప్పటికీ అవినీతి నిరోధక శాఖ విచారణ కొనసాగుతున్నట్లు తెలిసింది. సదరు అధికారిపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడనే ఆరోపణలు రాగా, ఇప్పటికే ఆ అంశంపై లోతైన దర్యాప్తు జరుగుతుతోంది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఆయన ఇళ్లు, బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు జరిపింది. ఆ అధికారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే ఎయిర్ పోర్ట్ కోసం జరిగిన భూసేకరణలో భాగంగా ఇద్దరి పేర ఖాతాల్లో జమ అయిన పరిహారం డబ్బు తర్వాత సదరు అధికారి ఖాతాలోకి మళ్లినట్లు బయటపడిందని తెలిసింది. నివ్వెరపోయిన ఏసీబీ అధికారులు మరింత లోతుగా విచారణ జరుపుతుట్లు సమాచారం.



# వేం నరేందర్ రెడ్డిని కలిసిన నారాయణపురం రైతులు

అక్షర దర్బార్, కేసముద్రం : మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో నారాయణపురం గ్రామ రైతులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఆయనకు వివరించారు. నారాయణపురం గ్రామ రైతులు గత 8 ఏళ్లుగా 1100 ఎకరాల పట్టా భూములకు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నేటికీ పట్టాలు జారీ చేయలేదని తెలిపారు. దీంతో గిరిజన రైతుల హక్కులు, ప్రభుత్వ పథకాలైన రైతుబంధు, రైతు బీమా, పంట రుణమాఫీ వంటి పథకాలు అమలు జరగడం లేదని పేర్కొన్నారు. నారాయణపురం రైతుల సమస్యలను విన్న వేం సానుకూలంగా స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ కు వారం రోజుల్లో పట్టాలను జారీ చేయాలని ఆదేశించినట్లు ఈ సందర్భంగా రైతులు తెలిపారు.

# పత్రిక కార్యాలయంపై దాడి సిగ్గుచేటు



అక్షర దర్బార్, చిట్యాల: పత్రిక కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తున్న పత్రికలను గౌరవంగా చూడాలని సూచించారు. దాడికి పాల్పడిన వారెంతటి వారైనా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

# అత్యధిక మెజార్టీతో గెలవాలి

- జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరాలి
- ప్రజలతో మమేకం కావాలి
- కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలి
- శ్రేణులకు పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు

అక్షరదర్బార్, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, తద్వారా ఆ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎర్రవల్లిలోని ఫాంహౌస్లో గురువారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థితో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో ఇప్పటికే ప్రజలు బీఆర్ఎస్కు గెలుపు ఖాయం చేశారని అభిప్రాయపడ్డారు. పార్టీ నేతలు నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారితో మమేకం కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు.



ఎన్నికల ముందు లేనిపోని హామీలిచ్చి, నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనను ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించాలని సూచించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని నిలబెట్టిందని, ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీఆర్ఎస్ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు.

# జేఏసీ ధర్నాను విజయవంతం చేయాలి

## పిలుపునిచ్చిన బీసీ జేఏసీ నాయకులు



అక్షర దర్బార్, టేకుమట్ల: బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో రేపు జరగబోయే ధర్నా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడానికి సిరికొండ మధుసూదనా చారి నాయకత్వంలో జస్టిస్ ఈశ్వరయ్య (రిటైర్డ్), రాష్ట్ర జేఏసీ కన్వీనర్ డాక్టర్ విశార దన్ మహారాజ్, బాలరాజు గౌడ్, అన్ని బీసీ సంఘాల మద్దతుతో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించను న్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు అందరూ ఐక్యంగా పాల్గొని ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన విద్యార్థులు

అక్షర దర్బార్ ,టేకుమట్ల: పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని స్థానిక టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను మండలంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంద ర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించి, పోలీస్ స్టేషన్ నిర్మాణం, విభాగాల పనితీరు, కేసుల విచారణ విధానం, ప్రజల భద్రత కోసం తీసుకునే చర్యలు వంటి అంశాలను వివరించారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవా మనోభావం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.








# సన్నధాన్యం బోనస్ డబ్బులు చెల్లించాలి

## ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

అక్షర దర్బార్, నర్సంపేట: రైతులు యాసంగి సీజన్‌లో పండించిన ధాన్యానికి హామీ ఇచ్చిన క్వింటాకు రూ.500 బోనస్ ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. గురువారం నర్సంపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు ఇవ్వాల్సిన రూ.1,168 కోట్లు నాలుగు నెలలుగా నిలిపివేసిందని విమ ర్శించారు. మొక్కజొన్న, వరి, పత్తి పంటలకు మద్దతు ధరపై ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి బోనస్ డబ్బులు తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న వరంగల్‌లో 'చలో కలెక్టరేట్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, యూపీఎస్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కలకొట్ల యాదగిరి పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు



అక్షర దర్బార్, పరకాల: వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా ఎస్ఎంఏఎం–2025 పథకం కింద పరకాల మండల రైతులకు వివిధ వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై కేటాయించారని మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 98 బ్యాటరీ స్ప్రేయర్లు, 20 పవర్ స్ప్రేయర్లు, 5 రోటవేటర్లు, 1 ఎరువు–విత్తన డ్రిల్, 7 ఎంబీ ప్లవ్ కల్టివేటర్లు, 2 పవర్ విడర్లు, 1 క్లిలర్, 1 స్ట్రా బేలర్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా చిన్నకారు రైతులకు 50% సబ్సిడీ, మిగతా రైతులకు 40% సబ్సిడీ ఇవ్వబడుతుందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి అక్టోబర్ 31లోపు దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. ఈ దరఖాస్తులను జిల్లా కమిటీ ద్వారా ఎంపిక చేస్తారని శ్రీనివాస్ తెలిపారు.

## కపాస్ కిసాన్ యాప్ ను

# సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



అక్షర దర్బార్, దుగ్గొండి: పత్తి రైతుల కోసం ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. గురువారం దుగ్గొండి మండలంలోని దేశాయి పల్లి, ముద్దునూరు, బంధంపెల్లి గ్రామాల్లో పర్యటించి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆధార్, భూమి రికార్డుల ద్వారా రైతులు సులభంగా నమోదు చేసుకుని స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయా లను ఉపయోగించుకోవచ్చని చెప్పారు. నాణ్యమైన పత్తికి రూ.8110 కనీస మద్దతు ధర లభిస్తుందని, ప్లాస్టిక్ సంచులు కాకుండా కాటన్ బ్యాగులు ఉపయోగించాలన్నారు. కార్యక్ మంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి మాధవి మరియు ఏఈఓ లు హనుమం తు, విజయ్, రాజేశ్ ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి చేయూత

## పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన ఎద యశోద ముదిరాజ్ మృతి చెందగా, ఆమె కుటుంబ ఆర్థిక ఇబ్బందులను గమనించిన పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఆర్థిక సాయం అందించింది. బుధవారం మృతురాలి భర్త ఎద సాంబయ్య కుటుంబానికి సమితి ఆధ్వర్యంలో రూ.10వేల నగదు, 50 కేజీల బియ్యం అందజే శారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జట బోయిన రాజేందర్, గ్రామ పెద్ద ముద్రబోయిన నరసింహస్వామి, జిల్లా బాధ్యులు తాళ్ల రవీందర్ ముదిరాజ్, డివిజన్ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్, పులి సదానందం, ముద్ర బోయిన రమేష్, ధోని చేరాలు, ఒరుగంటి తిరుపతి, పెంద్యాల కమలహాసన్, పొన్నం రాజు, ఎద సారంగం, చొప్పరి భాస్కర్, బోడిగె రవి, ముద్రబోయిన సదానందం, దండు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మహారుద్ర యాగశాల స్థల పరిశీలన



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో నవంబర్ 3న జరిగే మహారుద్ర యాగశాలను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ సందర్శించి పనులను పరిశీలిం చారు. ఆయన వెంట మహా రుద్రయాగం కమిటీ సభ్యులు కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మహా రుద్ర యాగం అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్, యాగం కో కన్వీనర్ గందె రవి, ఆముదాలపల్లి అశోక్ గౌడ్, ధర్మకర్త మండలి సభ్యులు సంధ్య సత్యనారాయణ, తోట రవి, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, పావుశెట్టి అనిల్, వెంకట్ తదిత రులు పాల్గొన్నారు.



# ఘనంగా ఓపెన్ హౌస్

## సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా భూపాలపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ఏడు పాఠశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి వాడకంతో కలిగే దుష్పరిణామాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, యాంటీ డ్రగ్ విభాగం, డాగ్ స్క్వాడ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఫిర్యాదు విధానం, విచారణ ప్రక్రియ, డయల్ 100 సేవలపై ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే విద్యార్థులకు ఆయుధాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, సైబర్ భద్రత, ట్రాఫిక్ సేఫ్టీ వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏకే–47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, కమాండ్ కంట్రోల్ రూమ్, స్పీడ్ లేజర్ గన్ వంటి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## మున్సిపల్ కమిషనర్ సుష్మ



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో రోడ్డును ఆక్రమించి నిబంధ నలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణా లను గురువారం పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో తొల గించారు. పాత సీఎస్ఎంఎస్ గోదాం ఏరియాలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని కూల్చివేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువులు, గొర్లు, మేకల సంత స్థలంలో మహా రుద్రయాగం నవంబర్ మూడో తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నెల 26, నవంబర్ 2న నిర్వహించే సంతను దామరచెరువు సమీపంలోకి తాత్కాలికంగా మార్చినట్లు కమిషనర్ సుష్మ తెలిపారు.



## క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

**పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు**

అక్షర దర్బార్, పరకాల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా–2025లో భాగంగా అండర్–14, –17 బాల బాలికల కబడ్డీ, ఖోఖో క్రీడాకారులకు గురువారం టీ షర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యంపీడీఓ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ పరకాల మండల కార్యదర్శి సంది కరిత, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి సాంబయ్య, నోడల్ అధికారి నామాని సాంబయ్య , హెచ్ఎం భాస్కర్, పీడీలు శ్యాం , రజిత, వినయ్, సుధీర, రాజు, శ్రీకాంత్, సురేష్ పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, మల్హార్ : మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన ఇప్ప రాజమౌళి – సుమలత కూతురు ఇప్ప పూజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం జరిగిన దశదిన కర్మకు మండల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై పూజిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ అడువాల మహేష్, నాయకులు అడువాల శ్రీనివాస్, అడువాల సురేష్, ఇప్ప సత్తయ్య, అజ్మీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై దాడి సిగ్గుచేటు

అక్షర దర్బార్ శాయంపేట : జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ అన్నారు. శాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళా జర్నలిస్టులని కూడా చూడకుండా దుర్భాషలాడుతూ దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగించాలని హితవుపలికారు. లేకుంటే ప్రజల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ సీనియర్ జిల్లా నాయకులు బెరుగు తరుణ్ గోపి, కళాశాల అధ్యక్ష కార్య దర్శులు అభిలాష్, సిద్ధు, శివకుమార్, ప్రశాంత్, వినయ్, వంశీ, సాయి కృష్ణ, తేజ, గణేష్, మున్ని, నాని, మేఘనాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో వేగం పెంచాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- మేడారం దేవాలయం ప్రాకారం అభివృద్ధి పనుల పరిశీలన**



అక్షరదర్బార్, మేడారం: మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఆర్ అండ్ బీ ఈఎన్ సీ మోహన్ నాయక్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సీహెచ్ మహేందర్ జీ, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐఏఎస్ రిజ్వీ X మంత్రి జూపల్లి

- **ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ**
- **మంత్రి జూపల్లితో లిక్కర్ హోలోగ్రాం టెండర్లపై విభేదాలు**
- **రిజ్వీ వీఆర్ఎస్ ను తిరస్కరించాలని సీఎస్ కు మంత్రి లేఖ**
- **అయినప్పటికీ.. వీఆర్ఎస్ ఆమోదించిన ప్రభుత్వం**
- **ఐఏఎస్లను మంత్రులు వేధిస్తున్నారు: బీఆర్ఎస్ నేత కేటీఆర్**




అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, ఎక్సైజ్ శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావుకు మధ్య వివాదం, ఆ ఐఏఎస్ స్వచ్ఛంద పదవీ విరమణకు (వీఆర్ఎస్) దారితీసింది. రాష్ట్ర వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న రిజ్వీ బుధవారం తన పదవికి వీఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్నారు. నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న రిజ్వీ, వ్యక్తిగత కారణాలతోనే పదవీ విరమణ చేస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ, దీని వెనుక మద్యం హోలోగ్రాం టెండర్ల వివాదం ఉన్నట్లు స్పష్టమవుతోంది. నకిలీ మద్యం, అక్రమ రవాణా, ఎక్సైజ్ పన్ను ఎగవేతను అరికట్టేందుకు హోలోగ్రామ్‌లు కీలకం. అయితే.. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని గతేడాది ఆగస్టు నుంచే తాను రిజ్వీకి సూచిస్తున్నట్లు మంత్రి జూపల్లి ప్రకటించారు. అయితే, సెప్టెంబర్‌లో రిజ్వీ టెండర్ల నిపుణుల కమిటీని పున: వ్యవస్థీకరించాలని ప్రతిపాదించడమే కాకుండా, ఛైర్మన్ పదవి నుంచి తప్పుకొన్నారు. ఈ ప్రతిపాదనను మంత్రి తిరస్కరించినా, రిజ్వీ ఆ ఫైలును మంత్రిని కాదని నేరుగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి పంపడంతో వివాదం ముదిరింది. ఏప్రిల్ నాటికి 23 కంపెనీలు బిడ్లు దాఖలు చేసినా టెండర్ల ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలోనే రిజ్వీ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

**- వీఆర్ఎస్ ను అడ్డుకోవాలని ప్రయత్నం**

మద్యం బాటిళ్లపై అతికించే హై–సెక్యూరిటీ హోలోగ్రామ్‌ల టెండర్ల ప్రక్రియను రిజ్వీ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. దీనివల్ల పాత వెండర్‌కే ప్రయోజనం చేకూరిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో రిజ్వీ తీరు తీవ్ర తప్పిదమని, క్రిమినల్ చర్యలకు ఆస్కారం ఉందని పేర్కొంటూ, ఆయన వీఆర్ఎస్ దరఖాస్తును తిరస్కరించాలని కోరుతూ మంత్రి జూపల్లి స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) లేఖ రాయడం కలకలం రేపింది. అయితే, ప్రభుత్వం మంత్రి అభ్యంతరాలను పక్కనపెట్టి రిజ్వీ వీఆర్ఎస్‌ను ఆమోదించింది. ఆయన స్థానంలో వాణిజ్య పన్నుల కమిషనర్ రఘునందన్ రావుకు రెవెన్యూ శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

**- మంత్రి బెదిరింపులతోనే: కేటీఆర్**

మంత్రుల మధ్య విభేదాలతో ఐఏఎస్ అధికారులు నలిగిపోతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. మంత్రుల ఒత్తిడికి తలొగ్గి తప్పులు చేస్తే ఆ తర్వాత మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కాదు.. మాఫియా రాజ్యం నడుస్తోంది. సీఎం ఇల్లు సెటిల్‌మెంట్‌లకు కేంద్రంగా మారిపోయిందని ఆరోపించారు. నీకింత, నాకింత అనే సెటిల్‌మెంట్లు తప్ప పాలన గురించి పట్టింపు లేదని దుయ్యబట్టారు. మంత్రి జూపల్లి వేధింపుల వల్లే ఐఏఎస్ అధికారి రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నారని ఆరోపించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయాలని వేధిస్తున్నారని నిప్పులు చెరిగారు. మిగిలిన ఐఏఎస్‌లు కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన హితవు పలికారు.

## కమ్యూనిటీ హాల్స్ నిర్వహణ బల్దియాదే

- **ప్రభుత్వ కమ్యూనిటీ హాళ్లను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తే చర్యలు తప్పవు**
- **కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



అక్షరదర్బార్, వరంగల్: నగరంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హాల్స్ నిర్వహణ బల్దియాదేనని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు. గత కొన్నేండ్లుగా కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాల్లో, ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాళ్లను ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కమిషనర్ ఈ చర్యకు ఆదేశించారు. నగర పరిధిలో సుమారుగా 60–80 చిన్న పెద్ద కమ్యూనిటీ హాల్స్ ఉన్నాయని, వీటిలో సగానికి పైగా బల్దియా అధికారుల చేతిలో ఉండగా మిగిలిన కొన్ని కమ్యూనిటీ హాల్ లను ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాకుండా వారు ఇవి తమవే అంటూ దబాయిస్తున్నారని, కొన్ని సందర్భాల్లో ఈ కమ్యూనిటీ హాల్స్ లో చిన్న చిన్న వేడుకలు నిర్వహించుకోవడానికి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తనకు ఫిర్యాదులు అందాయని కమిషనర్ అన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిటీ హాల్లపై పర్యవేక్షణ కోసం టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సిటీ ప్లానర్ తో పాటు ఇతర విభాగాల అధికారులకు సర్కిల్– 2 డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, ప్రతి సర్కిల్ పరిధి లోని అన్ని కమ్యూనిటీ హాళ్ల వివరాలను తీసుకురావాలని ఆదేశించారు.

## శిశు గృహలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ పరిధిలోని శిశు గృహలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ ఉద్యోగాల నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలిపారు. అర్హత, అనుభవం, వయసు, తదితర పూర్తి వివరాలకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), జీ1, జీ2 బ్లాక్ లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబందిత దృవ పత్రాలు జత చేసి ఈనెల 24 నుంచి 31వ తేది లోపు మా కార్యాలయంలో సమర్పించాలని, అర్హులైన మహిళా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. నర్సు ఉద్యోగానికి రూ.11,916 లు, చౌకిదార్ కు రూ.7944ల వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగ ప్రకటనను ఎలాంటి కారణాలు తెలుపకుండా రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్ కు కలదని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలిపారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915